For my eBooks : www.kinige.com

SATYA

సత్య



# శాంతి హోమం

# శాంతి హోమం

- సత్య

# శాంతి హోమం

అర్ధరాత్రి పన్నెండు గంటలైంది సమయం.

కాటుక పూసినట్టు కారు చీకటి నగరాన్ని ఆక్రమించుకుంది. అలసి సొలసి సొమ్మసిల్లిన శ్రామికునిలా నిద్రావస్థలో మునిగి వుంది నగరం.

దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న స్ట్రీట్ లైట్స్ చీకటిని పూర్తిగా పారద్రోలలేక పోతున్నాయి.

కొన్ని మెయిన్ సెంటర్స్ తప్ప మిగిలిన నగరమంతా నిర్మానుష్యంగా మారిపోయింది.

సరిగ్గా ఆ సమయంలో-

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆనందరావు బంగ్లాలో జరుగుతుందో రహస్య సమావేశవం.

ఆ గదిలో డిమ్‌గా వెలుగుతుంది లైట్. నిశ్శబ్ధం రాజ్యమేలుతుందక్కడ.

ఇద్దరు మాత్రమే వున్నారా గదిలో-

ఒకరు సి.ఎం. ఆనందరావు-

మరొకరు పార్టీ వ్యవహారాలు చక్కదిద్దటానికి హైకమాండ్ పంపించిన పార్టీ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ పూజారి.

దాదాపు అరగంట నుండి జరుగుతుందా సమావేశం. ఇద్దరి ముఖాలు గంభీరంగా వున్నాయి.

ఆ సౌండ్‌ప్రూఫ్ గదిలో ఎ.సి. వర్క్ చేస్తున్నా ఎందుకో ఆ ఇద్దరికి వాతావరణం వేడిగా వున్నట్టు అన్పిస్తోంది.

ఆ సమావేశం వెనుక బలమైన కారణం లేకపోలేదు. గత నెల రోజులుగా అధికారపార్టీ అసమర్థతతో, అసమ్మతివర్గం సవాళ్ళతో కంపు కొట్టిపోయింది.

ప్రభుత్వం అధికార పార్టీలోని కొంతమంది ప్రముఖులు సి.ఎం. మీద బాహటంగా ద్వజమెత్తారు. దాంతో పార్టీ పరువు మొత్తం బజార్న పడింది.

సి.ఎం. వర్గం, అసమ్మతివర్గం వీధిన పడటంతో ఆ అవకాశాల్ని చక్కగా వినియోగించుకున్నాయి మిగతా ప్రతిపక్ష పార్టీలు.

రాష్ట్రంలో పరిస్థితిని చక్కదిద్దకపోతే చేతులు దాటిపోతుందని మరికొంతమంది సిన్సియర్ నాయకులు హైకమాండ్‌కు తెలియజేశారు.

పార్టీలో ఐక్యత తీసుకొచ్చి యిరు వర్గాలను ఏకం చేసిపోయిన పరువు తిరిగి నిలబెట్టడం కోసం హైకమాండ్ ప్రత్యేక దూతగా గోవర్ధన్ పూజారిని అక్కడికి పంపించింది.

గోవర్ధన్ పూజారి అక్కడికి వచ్చి నలభై ఎనిమిది గంటలు అయింది.

ఇరు వర్గాలను కలుసుకుని వారి ఆరోపణలు, అభిప్రాయాలు వినడం జరిగింది.

గోవర్ధన్ పూజారిని ఎయిర్‌పోర్టులోనే కల్సుకోటానికి బయలుదేరి వచ్చింది అసమ్మతి వర్గం. అందుకు అవకాశం యివ్వలేదు సి.ఎం. వర్గం మనుషులు.

పార్టీ పరిస్థితి ఎంత అధ్వాన్నంగా వుందో ఎయిర్‌పోర్టులోనే అర్థమైంది గోవర్ధన్ పూజారికి. ఆ వర్గంతో రెండుసార్లు, ఈ వర్గంతో రెండుసార్లు సమావేశం జరిపి వారిని ఏకం చేయటానికి ప్రయత్నం మొదలుపెట్టాడు.

ఆ రెండు వర్గాలుకాక మిగిలిన మరికొంతమంది సీనియర్ నాయకులను కల్సుకొని పరిస్థితి సమీక్షించాడు.

సి.ఎం. ఆనందరావును పదవి నుండి తప్పించమని అసమ్మతి వర్గం గట్టిగా పట్టుబట్టింది. వారికి ఎన్ని విధాలుగా చెప్పి చూసినా ప్రయోజనం కన్పించటం లేదు.

అక్కడి పరిస్థితినంతా ఫోన్‌లో హైకమాండ్‌కి వివరించాడు... అంతేకాకుండా, వారి కుమ్ములాటల వల్ల ప్రధాన ప్రతిపక్షం ఎంతవరకు పుంజుకుందో తెలియజేశాడు.

గోవర్ధన్ పూజారికి మరి కొన్ని సూచనలు పంపించింది హైకమాండ్.

జనరల్ ఎన్నికలకు కొన్ని నెలల మాత్రమే గడువు ఉండటంతో ఇప్పట్లో సి.ఎం.ని మార్చడం సాధ్యంకాదని చెప్పాడు. ఈ సమయంలో ఐక్యత లేకపోతే ఏం జరుగుతుందో కూడా వివరించాడు.

అయినా అతని మాట వినలేదు- పట్టినపట్టు వదల్లేదు.

అతి కష్టం మీద యిరు వర్గాలను రప్పించి గాంధీభవన్‌లో సమావేశం ఏర్పాటు చేయించాడు.

ఆ రోజు పన్నెండు గంటలకు మొదలయిన సమావేశం అరగంట గడిచేసరికి ఉద్రిక్తత చోటు చేసుకుని పెద్ద రణరంగంలా తయారయింది.

రెండుసార్లు ఇరు వర్గాలు కలబడ్డారు. కుర్చీలు, టేబుల్స్ విరిగాయి.

కొందరికి ఎక్కువగా, మరికొందరికి స్వల్పంగా గాయాలయ్యాయి. గోవర్ధన్ పూజారి హెచ్చరికలను ఎవరూ ఖాతరు చేయలేదు.

సమావేశం అర్ధాంతరంగా ముగియడమే కాక గాంధీభవన్ నుండి గోవర్ధన్ పూజారి బయటపడటానికి చాలా రిస్క్ తీసుకోవలసి వచ్చింది.

సి.ఎం. వర్గం, అసమ్మతివర్గం మధ్య ఎటువంటి భయంకరమైన వాతావరణం నెలకొని వుందో గోవర్ధన్ పూజారి కళ్ళారా చూసాడు. అరుపులు, కేకలు, ముష్టి యుద్ధాలు ఇదీ ప్రస్తుత పరిస్థితి.

ఆ రెండు వర్గాలను ఏకం చేయటం సాధ్యంకాదని ఆ క్షణంలోనే నిర్ణయించుకున్నాడు గోవర్ధన్ పూజారి.

సరిగ్గా అదే సమయంలో ఒక కొత్త విషయం తెలిసింది అతనికి.

అసమ్మతి వర్గం వెనుక మరో ప్రముఖ వ్యక్తి హస్తం వుందని, అతనే దీనికంతటికి కారణం అని-

అతనెవరో కాదు ముఖ్యమంత్రి ఆనందరావుకి కుడి భుజంలా వుంటున్న హోంమినిస్టర్ రాజవర్మ.

ఆ ఇద్దరు అంత రహస్యంగా సమావేశం జరపడానికి కారణం అతనే... గోవర్ధన్ పూజారి సి.ఎం. బంగ్లాలో వున్నట్టు రెండో కంటికి తెలియదు.

ఒకవైపు సి.ఎం. ఆనందరావుతో సన్నిహితంగా వుంటూ మరోవైపు అసమ్మతి వర్గాన్ని రెచ్చగొడుతూ ఏమీ తెలియనట్టే వున్న రాజవర్మ మేధాశక్తికి ఇద్దరికి మతిపోయినంత అయింది.

అతనేం ప్రయోజనం ఆశించి ప్రభుత్వాన్ని, పార్టీని ఇంత దారుణంగా దెబ్బ తీశాడో అర్థం చేసుకోవటానికి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేకపోయింది.

"మిస్టర్ ఆనందరావు! పరిస్థితి చేతులు దాటేవరకు ఎందుకు చూస్తూ కూర్చున్నారో నాకర్థం కావటంలేదు. ప్రధానికి మీ శక్తిసామర్థ్యాల మీద, తెలివితేటల మీద అపారమైన నమ్మకం వుంది... ఈ సమస్య మా వరకు రాకుండా వుండాల్సింది" సి.ఎం. వంక చూస్తూ అన్నాడు గోవర్ధన్ పూజారి.

"పార్టీ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకునే ఎవరి మీద తొందరపాటు చర్య తీసుకోలేదు. హైకమాండ్‌కి తెలియ చేయటానికి కారణం అదే" నెమ్మదిగా అన్నాడు.

విరక్తిగా నవ్వాడు గోవర్ధన్ పూజారి.

"పార్టీ శ్రేయస్సు... ఈ రోజు గాంధీభవన్‌లో జరిగిన వార్ చూడగానే పార్టీ ఏ స్థితిలో వుందో చంటి పిల్లాడికి కూడా అర్థమౌతుంది. ఇంకా శ్రేయస్సు ఉందనే అనుకుంటున్నారా?" శ్రేయస్సు అన్న పదం ఒత్తి పలుకుతూ అన్నాడు పూజారి.

గంభీరంగా మారిపోయింది సి.ఎం. ముఖం.

క్షణకాలం మాట్లాడలేకపోయాడు.

"మిస్టర్ ఆనందరావ్! ఇప్పుడున్న పరిస్థితిలో మన పార్టీ తిరిగి అధికారంలోకి ఎంతవరకు వస్తుందో ఆ భగవంతుడే చెప్పాలి. పిల్లి పిల్లి తగువు కోతి తీర్చిన చందాన పార్టీ తయారుచేశారు. చేతులారా ప్రతిపక్షానికి పూర్తిగా అవకాశం ఇచ్చారు. మీరు మీరు బాహాటంగా చేసుకున్న అవినీతి ఆరోపణలనే అస్త్రాలుగా సంధించి ప్రతిపక్షం అధికారంలోకి వచ్చినా ఆశ్చర్యపడనక్కరలేదు. అసమ్మతి వర్గ నాయకుడు గురుమూర్తి అంత తేలికగా దార్లోకి వచ్చేలా లేడు. ఇప్పుడేం చేయాలనుకుంటున్నావ్?" ప్రశ్నించాడు.

"మీరేం చేయమంటే అది చేస్తాను" వెంటనే అన్నాడు సి.ఎం.

కొద్దిసేపు ఆలోచించాడు గోవర్ధన్ పూజారి.

"మిస్టర్ ఆనందరావు! నేను చెప్పినట్టు వింటావా?"

"తప్పకుండా!"

"ఒకసారి తాచుపాముకన్నా కట్లపామువల్లే ఎక్కువ ప్రమాదం వస్తుంది. బరిమీదకొచ్చి ఛాలెంజ్ చేసే తాచుపాము లాంటివాడు గురుమూర్తి. అతని వల్ల అంతగా ప్రమాదం లేదు... వెనుకనుండి దొంగచాటుగా కాట్లువేసే కట్లపాములాంటి హోంమినిస్టర్ వల్లే ప్రమాదం ముంచుకొస్తుంది. ఇక్కడ మరో విషయం గుర్తుంచుకోవాలి. హోంమినిస్టర్ పార్టీ

శ్రేయస్సుకన్నా తన స్వార్థం కోసం యింతకు తెగించాడు. అటువంటివాళ్ళు పార్టీలో ఉండే మనకి మనుగడ లేదు. మనం ఏంచేసినా జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి."

"హోంమినిస్టర్‌లాంటి అత్యున్నత పదవిలో వుండే ఇన్ని అరాచకాలకు సిద్ధపడుతున్నాడు రాజావర్మ. సరైన కారణం చూపించకుండా అతన్నేం చేయలేం... బలమైన వర్గంతోవున్న అతను ఎంతకయినా తెగిస్తాడు"

"మిస్టర్ ఆనందరావ్! అతను వ్యక్తిగత స్వార్థం చూసుకున్నాడు. మేం పార్టీ గురించి ఆలోచిస్తున్నాం. రాజావర్మకి పదవితప్ప పార్టీ అక్కరలేదు అంటే రొమ్ముపాలు తాగి గుండెలమీద గుద్దే మనిషన్నమాట... అటువంటివాళ్ళు మనకి అక్కరలేదు. ఎన్నికల సమయం దగ్గర పడింది. ఇప్పుడు అతనేం చేసినా పార్టీకి తీరని ద్రోహం అవుతుంది. మీకు మీకు వ్యక్తిగత కక్ష్యలు అనేకం వుండొచ్చు. అది పార్టీ పునాదుల్ని కదిలించేలా మారకూడదు"

"అయితే ఇప్పుడు నన్నేం చేయమంటారో చెప్పండి."

"నేను గురుమూర్తితో మాట్లాడతాను."

"వింటాడన్న నమ్మకం లేదు"

"అతనికేం కావాలో నాకు తెలుసు... హోంమినిస్టర్ పదవి గురుమూర్తికి ఇప్పిస్తానని వాగ్దానం చేస్తాను. ఆ తరువాత అతను మీతో మాట్లాడుతాడు. తప్పకుండా ఇస్తానని చెప్పండి."

"మరి రాజావర్మ?" వెంటనే అడిగాడు సి.ఎం.

అదోలా నవ్వాడు గోవర్ధన్ పూజారి.

"అతను పదవినుండి తప్పుకుంటాడు."

"రాజావర్మ వర్గం పెద్దఎత్తున అల్లర్లకు పాల్పడతారు. వారిని కంట్రోల్ చేయటం కష్టం."

భయంగా చూశాడు సి.ఎం.

"హోంమినిస్టర్ విషయంలో మీరెందుకంత ఆందోళనగా వున్నారో అర్థమైంది. అయితే ఒక పని చేయండి!"

"ఏమిటది?"

"హోంమినిస్టర్ రాజావర్మ... ప్రభుత్వానికి, పార్టీకి కావాల్సిన మనిషి. అతని సేవలు మన పార్టీకి కావాలి. అతన్ని హోంమినిస్టర్ పదవిలోనే వుండనీయండి."

"మరి సమస్యకు పరిష్కారం?" అయోమయంగా చూశాడు సి.ఎం.

"నక్సలైట్లు హోంమినిస్టర్‌ని కిడ్నాప్ చేస్తే ఎలా వుంటుంది?" తాపీగా అన్నాడు గోవర్ధన్ పూజారి.

కరెంట్‌షాక్ కొట్టినట్లు ఉలిక్కిపడ్డాడు సి.ఎం.

ఏం చేయాలో వివరించటం ప్రారంభించాడు పూజారి.

✦ ✦ ✦ ✦ ✦

"ఆగు... అక్కడే ఆగు. ముందుకువస్తే మరాద్యగా వుండదు" అంటూ కరుకుగా ఒక హెచ్చరిక వినిపించటంతో లోనికి వెళ్ళబోతున్న వాడల్లా ఠక్కున ఆగిపోయాడతను.

మాటవెంబడే బుల్‌డోజర్‌లా అతని మార్గానికి అడ్డువచ్చాడో బోడిగుండు వస్తాదు.

సన్నగా రివటలా వున్న అతనివంక పట్టిపట్టి చూస్తూ– "ఎవడుబే నువ్వు? సరాసరి లోనికెళ్ళిపోతున్నావ్? బ్రతుకుమీద ఆశలేదా?" సీరియస్‌గా అన్నాడు.

అతని హెచ్చరికను అంతగా పట్టించుకోలేదతను.

"అబ్దుల్లా కావాలి" కామ్‌గా అన్నాడు.

"ఎవర్నువ్?"

"గంగారం పంపించాడు. అర్జంటుగా అబ్దుల్లాను కలవాలి"

"ఏ గంగారం?" మరో ప్రశ్న వేశాడు బోడిగుండు వస్తాదు.

"చూడు బాబాయ్! నీకు తెలీనప్పుడు ఇన్ని వివరాలెందుకు? ఈ అడ్డాలోకి కొత్తగా వచ్చినట్టున్నావ్. గంగారం మనిషిని పంపించాడని అబ్దుల్లాతో చెప్పు. అప్పుడు నీకే తెలుస్తుంది గంగారం ఎవరో" అన్నాడతను సిగరెట్ ముట్టించుకుంటూ.

ఏదో అందామని నోరు తెరిచి ఆఖరి క్షణంలో ఆగిపోయి లోనికి పరుగుతీశాడు వస్తాదు.

గోడకు కొట్టిన బంతిలా వెళ్ళినంత వేగంగా తిరిగి వచ్చాడు.

"బాబాయ్! తెలిసిందా గంగారం ఎవరో... వివరంగా చెప్పనా?" నవ్వుతూ అన్నాడతను.

దానికి సమాధానంగా చేతితో చెంపను తడుముకున్నాడు బోడిగుండు వస్తాదు.

ఎర్రగా కందిపోయిందా చెంప.

"అక్కరలేదు సాబ్! గంగారం ఎవరో తెలిసింది. మీ పేరు మస్తాన్ అని కూడా తెలిసింది. వెంటనే వెళ్ళండి" అంటూ ప్రక్కకు తప్పుకున్నాడు.

చిన్నగా నవ్వుకుంటూ లోనికి వెళ్ళాడు.

నగరానికి దూరంగా బొల్లారం గ్రామానికి సమీపంలో వుంది అబ్దుల్లా వుంటున్న పాడుబడిన భవంతి.

పాతకాలం భవంతిని రిపేరు చేయించి అందులో వుంటున్నాడు అబ్దుల్లా.

అతని గురించి తెలీనివాళ్ళు నగరంలో లేరు.

పాతికేళ్ళక్రితం జేబుదొంగగా జీవితాన్ని ప్రారంభించిన అబ్దుల్లా ఈరోజు మర్డర్లు మంచినీళ్ళ ప్రాయంగా చేయగలడు.

అతడి చేతిలో పెద్దపెద్ద అధికార్లు వున్నారు. పోలీస్ డిపార్టుమెంట్ అతని విషయంలో చూసి చూడనట్లు ముందుకు పోతుంది.

సుమారు రెండువందలమంది మెరికల్లాంటి గూండాలు అతని చేతుల్లో వున్నారు.

డబ్బు కోసం అతను ఏమైనా చేస్తాడు.

పది నెలల పసిగుడ్డు మొదలుకొని తొంభయేళ్ళ వృద్ధుని సైతం మర్డర్ చేయటానికి ఎంతమాత్రం సందేహించడు.

ఎప్పుడోగాని ఎంతో ముఖ్యమైన పని వుంటేగాని తన నివాసం వదిలి నగరంలోకిరాడు అబ్దుల్లా.

అతను కదిలి రావలసినంత అవసరం ఎప్పుడోగాని రాదు-

అతను కనుసైగ చేస్తే చాలు, కార్యాన్ని సాధించుకురాగల కరోడాలు చాలామంది వున్నారు అబ్దుల్లా గ్యాంగ్‌లో. నగరంలో ఎటువంటి దారుణం జరిగినా అందులో తప్పకుండా అతని హ్యాండ్ వుంటుందని అందరికి తెలుసు. చిల్లర దొంగతనాలు చేస్తుండగా ఎన్నోసార్లు జైల్‌కి వెళ్ళిన అబ్దుల్లా మర్డర్లు చేయటం మొదలుపెట్టాక ఆధారాలతో ఇంతవరకు పట్టుబడక పోవటం విశేషంగా చెప్పుకోవచ్చు. గాలంతో ఒకటి రెండుసార్లు ఆధారాలు దొరికినా అవి ఎఫ్.ఐ.ఆర్.లో చోటు చేసుకోలేదు. ఇక్కడ ముఖ్యంగా చెప్పుకోవలసిన విషయమేమంటే అబ్దుల్లా ఒక పార్టీకిగాని, ఒక వర్గానికి చేరి

లేడు. అవసరం అనుకుంటే అన్ని పార్టీలు అతని సహాయం తీసుకుంటాయి. నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అబ్దుల్లా పేరే వినబడుతుంది. అయితే అతని నేరాలు నిరూపించటానికి ఆధారాలు ఎంతమాత్రం లభించవు. అతన్ని ఎలాగైనా సాక్ష్యాధారాలతో నిరూపించి ఉరికంబం ఎక్కించాలని ఎంతో ప్రయత్నం చేసిన సిన్సియర్ పోలీసు అధికారులు బదిలీల పేరుతో యింకో చోటుకి ట్రాన్స్‌ఫర్ కావడమో లేక యాక్సిడెంట్ రూపంలో మరణించడమో జరిగేవి.

"హలో మస్తాన్ బాగున్నావా?" అంటూ ఉరుములాంటి పిలుపు విన్పించేసరికి తలెత్తి చూశాడు మస్తాన్.

ఎదురుగా మేరుపర్వతంలా నిలబడి వున్నాడు అబ్దుల్లా. ఆరడుగుల రెండంగుళాల ఎత్తు కలిగి మర్రి మొదళ్ళ లాంటి కాళ్ళు చేతులతో యినుప తలుపు మరిపించే విశాలమైన ఛాతీతో బలంగా దృఢంగా వున్నాడు అబ్దుల్లా. నల్లటి తుమ్మ మొద్దులాంటి శరీరంతో చూపురులకు ఎంతో భయం గొలుపుతుంది అతని ఆకృతి.

"నమస్తే అబ్దుల్లా సాబ్" అతి వినయంగా అన్నాడు మస్తాన్.

"మీ ఎం.ఎల్.ఎ. గంగారం కులాసానా?"

"ఏదో తమరి దయ."

"నా దయ ఎందుకు... మొత్తం మీద సి.ఎం.ని బాగా కాకా పట్టినట్టున్నాడు. రేపు జరగబోయే కేబినెట్‌లో అతనికి మంత్రి పదవి రావచ్చని అనుకుంటున్నారు. యింతకీ ఏమిటి విశేషం?" అదోలా నవ్వాడు అబ్దుల్లా.

చిన్నగా ఉలిక్కిపడ్డాడు మస్తాన్. అతనికి తెల్సు- ఆవులించకుండానే ప్రేవులు లెక్కపెట్టగల సమర్ధుడు అబ్దుల్లా.

అంతవరకు విపరీతంగా తాగివున్నడేమో కళ్ళు ఎర్రని చింతనిప్పుల్లా వున్నాయి. అయినా అడుగులు తడబడలేదు. మాటలో ఎంత మాత్రం తేడాలేదు.

"గంగారం మీతో అర్జెంటుగా మాట్లాడాలంటున్నాడు. మీరు ఎక్కడికి రమ్మంటారో తెల్సుకోమని పంపించారు"

"ఎవరి కాళ్ళు, చేతులు విరిచేయాలా?"

"ఇంకా ఎక్కువే అనుకుంటాను."

కొద్దిసేపు ఆలోచించాడు అబ్దుల్లా. రక రకాల ఆలోచనలు అతని అంతరంగంలో సుడులు తిరుగుతున్నాయి. గంగారాం తనని ఎందుకంత అర్జెంట్‌గా కల్సుకోవాలనుకున్నాడు? గంగారాం గురించి అబ్దుల్లాకి తెల్సినంతగా యింకెవరికీ తెలియదంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే, అబ్దుల్లా దొంగతనాలు చేసే రోజుల్లో అతని పార్టనర్ గంగారాం. దాదాపు నాలుగు సంవత్సరాలు యిద్దరూ కలిసే తిరిగారు. ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా గూండాయిజం వదిలి రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు గంగారాం. అడ్రస్‌లేని అతనికో అడ్రస్ దొరికింది. చివరకు ఎం.ఎల్.ఎ. కాగలిగాడు. గంగారాంకి ఎప్పుడు ఎటువంటి అవసరం అయినా వెనుక ముందు ఆలోచించకుండా చేయటం అబ్దుల్లా అలవాటు.

ఆ యిద్దరి మధ్య వున్న స్నేహం గురించి కొద్దిమందికి మాత్రమే తెలుసు.

అందుకే ఎవడో గంగారాం పంపించాడు అన్న తన అనుచరుడి మాట పూర్తికాకముందే అతని చెంప పగలగొట్టాడు అబ్దుల్లా.

ఒక్క గంగారాంకి మాత్రమే డైరెక్టుగా అబ్దుల్లాను కాంటాక్ట్ చేయడానికి అవకాశం వుంది. మిగిలిన వాళ్ళెవరయినా మీడియేటర్ ద్వారా మాట్లాడవలసిందే.

గంగారాం ప్రత్యేకించి మనిషిని పంపించాడంటే ఏదో ముఖ్యమైన పని వుండి వుంటుంది.

తన సత్తాను మరోసారి నిరూపించుకునే సమయం వచ్చింది. రాష్ట్ర సి.ఎం. వర్గానికి అసమ్మతి నాయకుడు గురుమూర్తి వర్గానికి నెల రోజులుగా జరుగుతున్న అంతర్యుద్ధం బజార్న పడిందని అబ్దుల్లాకి తెలుసు.

సి.ఎం. త్వరలోనే కేబినెట్ విస్తరించి మరికొంత మందని మంత్రివర్గంలో తీసుకోవటం జరుగుతుందని వార్తలు విన్పిస్తున్నాయి. అందులో గంగారాం పేరు కూడ వినబడుతుంది. గతంలో చేసిన ముఖ్యమంత్రుల కంటే యిప్పుడున్న సి.ఎం.కి వెనుక ముఠాతత్వం తక్కువ. రౌడీయిజం, రాజకీయం పెనవేసుకుని కాపురం చేస్తున్న ఈ రోజుల్లో అతని వెనుక సరైన గూండాగ్యాంగ్ లేదు. కాకపోతే అతనికి పార్టీలో, ప్రజల్లో మంచి పలుకుబడి వుంది.

అదే అతన్ని సి.ఎం.గా చేయటానికి దోహదపడింది. అసమ్మతి వర్గం బలంగా వుండటంతో తొందర్లోనే అతని ప్రభుత్వం వీధి కెక్కింది.

"చెప్పండి అబ్దుల్లా సాబ్! ఏం చెప్పమంటారు?" అన్న మస్తాన్ పిలుపుతో ఒక్కసారిగా చెదిరిపోయాయి అతని ఆలోచనలు.

"ఆల్‌రైట్ మస్తాన్! రాత్రికి నేనే వచ్చి కలుస్తానని గంగారాంతో చెప్పు" సాలోచనగా అన్నాడు అబ్దుల్లా.

"నమస్తే సాబ్... వస్తాను" అంటూ వచ్చినంత వేగంగా అక్కడినుండి వెళ్ళిపోయాడు మస్తాన్.

ఏదో ఆలోచిస్తూ వుండిపోయాడు అబ్దుల్లా.

సరిగ్గా అదే సమయానికి రాజమండ్రి జైలు సూపరింటెండెంట్ ఛాంబర్‌లోని ఫోన్ అదే పనిగా మోగటం ప్రారంభించింది.

✦ ✦ ✦ ✦ ✦

వంచిన తల ఎత్తకుండా ఏదో ఫైలు వంక దీర్ఘంగా చూస్తున్న రాజమండ్రి సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ శివరావు అదేపనిగా ఫోన్ రింగవడంతో విసుగ్గా ఫోన్ వంక చూశాడు.

వెంటనే రిసీవర్ ఎత్తి– "హలో శివరామ్ హియర్!" అన్నాడు తన డిజిగ్నేషన్ తెలియజేస్తూ.

"మిస్టర్ శివరావ్! డి.జి.పి. ప్రభాకర్‌ని మాట్లాడుతున్నాను" విన్పించింది అవతలి నుండి.

డి.జి.పి. పేరు వినగానే వెంటనే అలర్ట్ అయిపోయాడు సూపరింటెండెంట్ శివరావు.

"గుడ్‌మార్నింగ్ సార్...." వెంటనే అన్నాడు.

"ఆల్‌రైట్ మిస్టర్ శివరావు! నీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలి."

"చెప్పండి సర్?"

"కొంతకాలం క్రితం హోంమినిస్టర్ రాజావర్మను ఒక పబ్లిక్ ఫంక్షన్‌లో అసాసినేట్ చేయటానికి ప్లాన్ చేసి పట్టుబడిన ఖయిదీ..."

"శివాజీ" వెంటనే అన్నాడు శివరావు.

"ఎస్ మిస్టర్ శివరావు! అతనే శివాజీ."

"అతను యిక్కడే వున్నాడు సర్"

"అందుకే ఫోన్ చేసింది. అక్కడతని ప్రవర్తన ఎలా వుంది?"

"చాలా ఆశ్చర్యంగా వుంది సార్! యింతవరకు అతను ఎవరితోను నోరు విప్పి మాట్లాడటం చూడలేదు. ఎప్పుడు ఏదో ఆలోచిస్తూనే వుంటాడు. ఎవరయినా పలకరించినా చిరునవ్వే సమాధానం. నా సర్వీసులో యింత పెక్యులియర్

పర్సన్‌ను చూడటం యిదే మొదటిసారి. యిప్పుడతని విషయం ఎందుకు సార్?" అడిగాడు శివరావు.

"మిస్టర్ శివరావ్! కొన్ని కారణాలవల్ల శివాజీని మళ్ళీ ఇంటరాగేట్ చేయాల్సిన అవసరం వచ్చింది."

"ఏ కేసు విషయం సార్?"

"అదే... హోంమినిస్టర్‌గారి హత్యా ప్రయత్నం గురించి. స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మిస్టర్ కృపాల్‌ని మీ వద్దకు పంపిస్తున్నాను. శివాజీని అప్పగించండి. పని పూర్తికాగానే తీసుకొచ్చి అప్పగిస్తారు."

"ఓకే సార్! ఎన్ని గంటలకు పంపిస్తారు?"

"ఆరు గంటలకు మిస్టర్ కృపాల్ మీ వద్దకు వస్తాడు"

"సర్... సెక్యూరిటీ?"

"ఆ విషయం అతను చూసుకుంటాడు."

"ఓకే సర్...."

వెంటనే అవతలి నుంచి ఫోన్ క్రెడిల్ చేసిన చప్పుడు విన్పించటంతో రిసీవర్‌ని డ్రాప్ చేసాడు శివరావ్.

హోంమినిస్టర్ హత్యా ప్రయత్నంలో పట్టుబడిన శివాజీకి కోర్టు ఏడు సంవత్సరాలు శిక్ష విధించింది. మళ్ళీ ఆ కేసు రీ ఓపెన్ ఎందుకైందో ఎంత బుర్ర చించుకుని ఆలోచించినా అర్థంకాలేదు శివరావ్‌కి. ఆ రోజు కూడా పోలీస్ ఇంటరాగేషన్‌లో అతను నోరు విప్పలేదు. సాక్ష్యాధారాలను ప్రాసిక్యూషన్ వారు నిరూపించడంతో కోర్టు తీర్పునిచ్చింది. ఇప్పుడు మళ్ళీ శివాజీని ఎలా ఇంటరాగేట్ చేస్తారు? ఎగదన్నుకొస్తున్న ఆలోచనలను గట్టిగా తలవిధిలించాడు సూపరింటెండెంట్ శివరావ్.

అతనికి తెలియదు గత చరిత్రను తల్లక్రిందులు చేస్తూ మరో కొత్త అధ్యాయం మొదలుకాబోతుందని.

అంతేకాదు, తనకి తెలీకుండానే రిస్క్ పే చేస్తున్నాడని...

సరిగ్గా అదే సమయానికి బంజారాహిల్స్‌లోని ఒక యింటిలో అసమ్మతి నాయకుడు గురుమూర్తితో మంతనాలు జరుపుతున్నాడు గోవర్ధన్ పూజారి.

✦ ✦ ✦ ✦ ✦

"మిస్టర్ గురుమూర్తి! మీ గురించి పూర్తిగా తెలుసు. మీ తాతల నాటినుంచే మన పార్టీకి అంకిత భావంతో పనిచేస్తూ వచ్చారు. మీ విషయమే తీసుకుంటే మీ తాతగారు వామనమూర్తికన్నా... మీ నాన్నగారు అవతారమూర్తికన్నా మీరింకా మంచిపేరు సంపాదించుకున్నారు... మీరంటే మన ప్రధానిగారికి ప్రత్యేకమైన అభిమానం వుంది" సున్నితంగా ప్రాంప్టు చేయటం ప్రారంభించాడు గోవర్ధన్ పూజారి.

గర్వంతో రెండంగుళాలు విస్తరించింది గురుమూర్తి ఛాతీ. ఆ గదిలోవున్న తన ముఖ్యమైన అనుచరులవంక గర్వంగా చూశాడు.

అతని ముఖకవళికలను జాగ్రత్తగా గమనించిన గోవర్ధన్ పూజారి తిరిగి ప్రారంభించాడు.

"మిస్టర్ గురుమూర్తి! మీరంటే ఎంతో అభిమానం చూపిస్తున్న ప్రధానిగారిని ఒక్కసారయినా కల్సుకుని మీ సమస్యలు చెప్పుకోవచ్చుగా... సి.ఎం. ఆనందరావు వల్ల మీకేమైనా ఇబ్బంది ఎదురయితే ఆ విషయం మా దృష్టికి తీసుకొస్తే మేమే హ్యాండిల్ చేసేవాళ్ళం... హైకమాండ్ విషయం మర్చిపోయి... మీరు మీరు బాహాటంగా విమర్శించుకుంటూ పత్రికలవారికి, ప్రతిపక్షానికి అవకాశమిచ్చారు. ఇప్పుడేమైంది! పార్టీ పరువు బజార్నపడింది. పార్టీలో ఎంతో చరిత్ర వున్న మీ పేరు పేపర్‌కి రావటం చాలా దురదృష్టకరం. మీ వెనుక మరో వ్యక్తి వుండే మిమ్మల్ని రెచ్చగొట్టాడనే అపవాదు వుంది... దానిపై మీ కామెంట్?" అడిగాడు పూజారి.

క్షణకాలం తడబడిపోయాడు గురుమూర్తి.

"అది... అది..." అంటూ ఏదో చెప్పబోయాడు.

"చూడండి గురుమూర్తిగారూ! ఆ వ్యక్తి ఎవరయినా చాలా తెలివయినవాడు. ఇప్పుడున్న సి.ఎం. తరువాత స్థానం మీదేనని ముందుగా వూహించి మిమ్మల్ని రెచ్చగొట్టి మీకు చెడ్డపేరు తీసుకురావటానికి ప్లాన్ చేశాడని నా అనుమానం..." అంటూ గురుమూర్తి ముఖంలోకి చూశాడు గోవర్ధన్ పూజారి.

రక్తం లేనట్టు తెల్లబడిపోయింది అతని ముఖం.

క్షణకాలంపాటు మాట్లాడలేకపోయాడు.

"పూజారిగారూ! మేం తప్పని తెల్సినా తప్పనిసరి పరిస్థితిలో సి.ఎం.మీద యుద్ధం ప్రకటించవలసి వచ్చింది. నామీద నా అనుచరవర్గం మీద... మా సానుభూతి పరులమీద సి.ఎం. ఆనందరావు కక్ష కట్టినట్టు ప్రవర్తించాడు. మావాళ్ళేదో తెలియక చిన్న చిన్న నేరాలు చేస్తే వాటిని ఆధారం చేసుకుని రెచ్చిపోతున్నాడు."

"చిన్న చిన్న నేరాలను సి.ఎం. పట్టించుకుంటున్నాడా?"

"అవును పూజారిగారు... మీకో ఉదాహరణ చెప్పమంటారా? మావాడో అమ్మాయిని ఇష్టపడ్డాడు. దాన్ని వాడు రమ్మన్నాడు... అది రానని చెప్పింది. మావాడు రేప్ చేశాడు అది తప్పా?"

"ఇందులో పెద్ద తప్పేముంది!" వెంటనే అన్నాడు గోవర్ధన్ పూజారి.

"ఇంకో విషయం చూడండి... మనపార్టీ సిన్సియర్ కార్యకర్త ఒకడు ఫుల్‌గా మందుకొట్టి కారు నడుపుతూ ఒక స్కూటరిస్ట్‌ని యాక్సిడెంట్ చేసాడు. వాడికి రోజులు చెల్లిపోవటంతో టపీమని చచ్చూరుకున్నాడు. మనవాడేదో మందుకొట్టి వుండటం మీద యాక్సిడెంట్ చేశాడు. మందు కొట్టకపోతే చేసేవాడు కాదుగదా! యిది తప్పా? మనవాడేదో మందుకొట్టి వున్నాడని సరిపెట్టుకోవచ్చుగా?" ఆవేశంగా అన్నాడు గురుమూర్తి.

"నో రైట్ గురుమూర్తి- ఇదికూడ పెద్ద తప్పుకాదు" నెమ్మదిగా అన్నాడు పూజారి.

"ఇటువంటివెన్నో వున్నాయి పూజారిగారూ! ఇప్పుడు చెప్పండి" ఎంతో నిజాయితీపరుడిలా స్పందించాడు గురుమూర్తి.

"ఆల్‌రైట్! జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పటికయినా మీరు మీరు ఏకం అయి పార్టీ పరువు కాపాడండి. ఎన్నికలకు ఎంతో వ్యవధి లేదని మీకూ తెలుసు. మీకేం కావాలో అడగండి. సి.ఎం. చేత మేము ఇప్పిస్తాం."

"ముందు సి.ఎం. రాజీనామా చేయాలి" కసిగా అన్నాడు గురుమూర్తి.

"ఆ విషయం వదిలేయండి... ఈ సమయంలో సి.ఎం.ని మార్చటం అంటే పార్టీకి చాలా నష్టం జరుగుతుంది. మన పార్టీ రాష్ట్రంలో అధికారం వచ్చిన ఈ నాలుగేళ్ళలో ఆరుగురు సి.ఎం.లు మారారు... ఇప్పుడు ఇతన్ని కూడా మార్చివేస్తే నష్టం ఎలా వుంటుందో మీకు తెలియంది కాదు. ఇంకేమయినా అడగండి!"

"అర్జంటుగా మంత్రివర్గ విస్తరణ చేపట్టి మా వాళ్ళకు మంత్రి పదవులు ఇమ్మని చెప్పండి."

"అందుకు కొంత వ్యవధి పడుతుంది... ఒక పని చేయండి!"

"ఏమిటది?"

"ఒక వారం రోజులు మిమ్మల్ని హోంమినిస్టర్‌గా చేస్తాను..." తాపీగా అన్నాడు పూజారి.

ఈడ్చి ముఖంమీద గుద్దినట్టు తృళ్ళిపడ్డాడు గురుమూర్తి.

విభ్రాంతిగా చూశాడు గోవర్ధన్ పూజారి వంక.

"ఏమిటి మీరంటున్నది?" విస్మయంగా అడిగాడు.

"ఎస్ మిస్టర్ గురుమూర్తి... మీకు హెూంమినిస్టర్ పదవిస్తే అభ్యంతరమా?" సూటిగా ప్రశ్నించాడు.

"మరి... మరి... రాజావర్మ...?" గొంతు తడారిపోతుండగా అన్నాడు.

"రాజకీయంలో ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు?"

"అదికాదు...."

"రాజావర్మ విషయం వదలిపెట్టండి. హెూంమినిస్టర్ పదవి మీకు యిష్టమా? కాదా? చెప్పండి" మరో ప్రశ్న వేశాడు.

"మీరింతగా చెపుతుంటే కాదని ఎలా అంటాను? మరి రాజావర్మ?" అర్థోక్తిగా ఆగిపోయాడు గురుమూర్తి.

తమాషాగా నవ్వాడు గోవర్ధన్ పూజారి.

"కొన్ని కొన్ని ప్రశ్నలకు సమాధానాలుండవు గురుమూర్తి... ప్రస్తుతం నీదికూడ ఆన్సర్‌లేని క్వశ్చన్. రాజావర్మ హెూంమినిస్టర్ పదవి నుండి ఎలా తప్పిస్తారని నీ అనుమానం. వెయిట్ అండ్ సీ..."

"ఆల్‌రైట్ పూజారిగారూ! మీ ఇష్టప్రకారమే కానీయండి."

"వారం రోజుల్లో మీరు హెూంమినిస్టర్ కాబోతున్నారు. చివరి క్షణంవరకు మీరు హెూంమినిస్టర్ కాబోతున్నారనే విషయం ఎవ్వరికీ తెలియటానికి వీల్లేదు" అంటూ గురుమూర్తి అనుచరవర్గం వంక చూశాడు పూజారి.

"వాళ్ళ విషయంలో మీరు అనుమానించనక్కరలేదు. నా చేతుల్తో విషం యిచ్చినా అమృతంలా సేవించగల నిజాయితీపరులు వీళ్ళు" నవ్వుతూ అన్నాడు గురుమూర్తి.

"ఆల్‌రైట్! మీ ఏర్పాట్లలో మీరుండండి. మరో విషయం..."

"ఏమిటది?"

"రేపు ప్రెస్‌మీట్ అరేంజ్ చేయండి"

"ఎందుకు?"

"సి.ఎం. ఆనందరావుకి మీకు మధ్య ఎటువంటి బేధాభిప్రాయాల్లేవని, జరిగిన గొడవకు చింతిస్తున్నానని ఇకనుంచి ఐక్యంగా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి వుంటానని తెలియచేయండి."

"తప్పదంటారా?"

"నష్టంలేదు. పైగా మీ ఇమేజ్ పెరుగుతుంది. పార్టీకి జరిగిన లోటు కొంతవరకయినా పూడుతుంది... ఇంకో విషయం..."

"చెప్పండి?"

"ఈ విషయం ముఖ్యంగా రాజావర్మకు తెలియటానికి వీల్లేదు. ఎలక్షన్స్ అనంతరం హెూంమినిస్టర్ నుండి మీరు సి.ఎం. కావటానికి మార్గం నేను చూపిస్తాను" అన్నాడు గోవర్ధన్ పూజారి.

ఆయనవంక కృతజ్ఞతగా చూశాడు గురుమూర్తి.

"పూజారిగారూ! మీ మేలు జన్మలో మరిచిపోలేను. మీకు జీవితాంతం రుణపడి వుంటాను. రేపే ప్రెస్‌మీట్ అరేంజ్ చేసి మీరు చెప్పినట్లుగా చేస్తాను. ఇకనుండి మన పార్టీ కోసం ప్రాణమైనా ధారపోస్తాను."

"ప్రాణాలక్కరలేదు. పరువు నిలబెట్టండి చాలు. నేను సి.ఎం.తో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేస్తాను. మీరుకూడ ఒకసారి సి.ఎం.ని కల్సుకోండి."

"అలాగే... తప్పకుండా కలుస్తాను"

"మీకు చెడ్డపేరు తేవాలని రాజకీయంగా మిమ్మల్ని పతనం చేయాలనుకుంటున్న శక్తుల్ని ఒక కంట కనిపెట్టుకు ఉండండి" అంటూ వివరించటం ప్రారంభించాడు పూజారి.

గోవర్ధన్ పూజారి ఎంతటి సమర్థుడో ముందుగానే వూహించి మురా రాజకీయాలకు నిలయమైన ఆంధ్రప్రదేశ్‌కి ఇన్‌చార్జ్‌గా నియమించాడు ప్రధాని. ఆయన నమ్మకం వమ్ము కాకుండా ఒక శకుడ్ని, ఒక యుగంధరుడ్ని, ఒక చాణక్యుడ్ని గుర్తుకు తెస్తున్నాడు గోవర్ధన్ పూజారి.

✦ ✦ ✦ ✦ ✦

సరిగ్గా ఆరుగంటలకు రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో అడుగుపెట్టాడు డి.జి.పి. పంపించిన స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కృపాల్.

అతని కోసమే ఎదురుచూస్తూ తన ఛాంబర్‌లో అటు యిటు తిరుగుతున్నాడు జైలు సూపరింటెండెంట్ శివరావ్.

అదే సమయంలో డోర్ నెట్టుకుంటూ లోనికి వెళ్ళాడు కృపాల్.

అతని వంక చివ్వున తలెత్తి చేశాడు శివరావ్.

"ఐయామ్ కృపాల్! ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్పెషల్ బ్రాంచ్" అంటూ తన ఐడెంట్ కార్డ్ తీసి చూపించాడు కృపాల్.

వెంటనే అతనితో కరచలనం చేశాడు సూపరింటెండెట్.

"మీ కోసమే వెయిట్ చేస్తున్నాను మిస్టర్ కృపాల్. డి.జి.పి. గారు ఫోన్‌చేసి అన్ని వివరాలు చెప్పారు. మీరొక్కరే వచ్చారు... మరి" అంటూ క్షణం ఆగాడు శివరావ్.

చిన్నగా నవ్వాడు కృపాల్.

"డోంట్‌వర్రీ! మీ భయం నాకర్థమైంది... మా స్టాఫ్ కూడా వచ్చారు. మీరు నిశ్చింతగా మాకు అప్పగించవచ్చు" అంటూ ప్యాంటు జేబుల్లోంచి ఒక కాగితం తీసి శివరావ్‌కి అందించాడు కృపాల్.

శివరామ్ ఆ కాగితాన్ని పైనుండి క్రిందకు రెండుసార్లు పరిశీలించి తృప్తిగా తల పంకించాడు.

"ఆల్‌రైట్ మిస్టర్ కృపాల్! శివాజీని యిప్పుడే రప్పిస్తాను." అంటూ వెంటనే ఫోన్ అందుకుని రెండే రెండు మాటలు మాట్లాడాడు.

సరిగ్గా పదినిమిషాల తర్వాత రైఫిల్ ధరించిన నలుగురు సెంట్రీలు కవర్ చేస్తూండతా అక్కడికి తీసుకురాబడ్డాడు శివాజీ.

అతని వయస్సు ముప్ఫైకి మించి వుండదు... ఆరడుగుల ఎత్తుంటాడు, బలంగా, దృఢంగా వున్నాడు. దబ్బపండు రంగు శరీరం... ఒకసారి చూడగానే మర్చిపోలేని పర్సనాల్టీ అతనిది... స్ఫురద్రూపి... మనిషి చాలా నిర్లిప్తంగా వున్నాడు.

పైనుంచి క్రిందికి అతన్ని పట్టి చూశాడు కృపాల్.

నోరువిప్పి ఒకమాటకూడ మాట్లాడలేదతను.

"చూడు మిస్టర్ శివాజీ! యిక్కడికొచ్చిన తర్వాత నీ ప్రవర్తన చూస్తే అసలు నువ్వు హోంమినిస్టర్స్ అసాసినేట్‌కి ప్లాన్ చేసిన వ్యక్తివి నీవే అంటే ఆశ్చర్యంగా వుంది... నిన్ను ఒక ముఖ్యమైన పనిమీద డి.జి.పి. గారి వద్దకు తీసుకువెళు

తున్నారు. నీవల్ల ఎటువంటి ఇబ్బంది కలగదని ఆశిస్తాను... నిన్ను వెంటనే మళ్ళీ ఇక్కడకు తీసుకొచ్చేస్తారు. నీ గురించి పై అధికారులకు తెలియచేయాలనుకుంటున్నాను" అన్నాడు సూపరింటెండెంట్ శివరావ్.

కామ్‌గా వింటున్నాడేతప్ప, ఎందుకు? ఏమిటని ప్రశ్నించలేదు.

"ఆల్‌రైట్ సార్! మేం బయలుదేరతాం" అంటూ పైకి లేచాడు కృపాల్.

సూపరింటెండెంట్ ఛాంబర్ ముందే ఆగివుంది కృపాల్ వచ్చిన జీప్. డ్రైవర్ కాక మరో నలుగురు స్పెషల్ బ్రాంచ్ మనుషులు జీప్ వద్దనే వున్నారు. జైల్ సూపరింటెండెంట్ శివరావ్ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కృపాల్‌లను చూడగానే అలర్ట్ అయ్యారు కృపాల్ సహచరులు.

సెంట్రీలు శివాజీని తీసుకొచ్చి జీప్ ఎక్కించారు. ఆ వెంటనే స్పెషల్ బ్రాంచ్ మనుషులు ఎక్కి కూచున్నారు అతనికిరువైపులా.

స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కృపాల్ శివరావ్‌తో రెండు నిమిషాలు మాట్లాడిన తర్వాత తన జీపులో అక్కడినుండి వెళ్ళిపోయాడు.

అసలు కథ యిక్కడ్నించే మొదలయింది.

✦ ✦ ✦ ✦ ✦

"కమాన్ మేరాదోస్త్... కమాన్... నీ కోసమే ఎదురుచూస్తున్నాను" ఎదురెళ్ళి ఆహ్వానించాడు ఎం.ఎల్.ఎ గంగారాం.

"బాగున్నావా దోస్త్" అంటూ అతని వద్దకు వచ్చాడు క్రిమినల్ అబ్దుల్లా.

అబ్దుల్లాని వెంటబెట్టుకొని ఒక గదిలోకి తీసుకుపోయాడు గంగారాం. అక్కడ ఏర్పాట్లు చూసి చిన్నగా నవ్వుకున్నాడు అబ్దుల్లా.

"పాత స్నేహితుడననే విషయం మర్చిపోయినట్టున్నావ్ గంగారాం. లేకుంటే ఎవరో అతిధికి చేసినట్టు ఈ ఏర్పాట్లేమిటి?" టేబుల్ నిండుగా పేర్చివున్న రకరకాల ఫలహారాల్ని ప్రక్కనేవున్న విస్కీ బాటిల్స్‌ని చూస్తూ అన్నాడు అబ్దుల్లా.

"నువ్వు పాత స్నేహితుడివి కాదు అబ్దుల్లా... ప్రాణస్నేహితుడివి. అందుకే ఈ ఏర్పాట్లు. మనం ఎప్పుడోగాని కల్సుకోం... అందుకే అరెంజ్‌మెంట్స్ చేశాను" అంటూ ఒక విస్కీ బాటిల్ ఓపెన్ చేసి రెండు గ్లాసులోకి కొద్దిగా వంపి, ఐస్‌బాక్స్ తీసి రెండు గ్లాసుల్లోను ఐసు ముక్కలు వేశాడు. వేయించిన జీడిపప్పు పాకెట్స్ ఓపెన్ చేసి ప్లేట్‌లో పోసాడు.

అదే టేబుల్‌మీద బాయిల్డ్ ఎగ్స్, చికెన్ బిర్యానీ, ఫిష్‌ఫ్రైతోపాటు మరో పది రకాల ఐటమ్స్ నోరూరిస్తున్నాయి.

ఇద్దరూ చెరో గ్లాసు అందుకుని ఛీర్స్ చెప్పి నెమ్మదిగా సిప్ చేయటం ప్రారంభించారు. అబ్దుల్లా జేబులోంచి సిగరెట్ పాకెట్ తీసి ఒక సిగరెట్ గంగారాంకి ఆఫర్ చేసి మరొకటి తను ముట్టించుకున్నాడు.

కొద్దిసేపు రాజకీయాల గురించి, రౌడీయిజం గురించి చర్చించుకున్నారు.

"చెప్పు గంగారం! నన్ను అర్జెంట్‌గా పిలిపించటానికి కారణం ఏమిటి?" సూటిగా ప్రశ్నించాడు అబ్దుల్లా.

కొద్దిసేపు మాట్లాడకుండా మౌనంగా వుండిపోయాడు గంగారాం.

"అబ్దుల్లా! నా గురించి నీకు తెలుసు. ఎక్కడో ప్రారంభించిన జీవితం ఈ రోజు యిక్కడికొచ్చి ఆగింది... అది యింకొంచెం ముందుకు పోవాలంటే నా టాలెంట్‌ని నిరూపించుకోవాలి... అందుకు నీ సహాయం కావాలి."

"కమాన్ చెప్పు గంగారాం... నీకోసం ప్రాణమయినా ఇస్తాను"

"అందుకే నిన్ను పిలిపించాను... ఈ ప్రపంచంలో నాకోసం ఏమయినా చేయగల మనిషివి నీ ఒక్కడివే, ఆ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Santhi+Homam**

* * *